www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 4 మే 2024 8 పేజీలు







తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

జాగా.. వేసేయ్ పాగా

- కడియంలో పేట్రేగిపోతున్న ఆక్రమణదారులు
- వత్తాసు పలుకుతున ప్రజాప్రతినిధులు
- పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- కడియం

కడియం గ్రామ పంచాయతీ పరిధిలో కొందరు ఆక్రమణదారులు రోజురోజుకీ పేట్రేగిపోతున్నారు. ప్రభుత్వానికి సంబంధించిన జాగా కనిపిస్తే పాగా వేసేస్తున్నారు. ఇప్పటివరకూ ఆర్అండ్‌బి, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన రోడ్డు మార్జిన్లు కబ్జాచేసి దర్జాగా అనుభవిస్తున్న ఆక్రమణదారులు తాజాగా గ్రామ పంచాయతీకి సంబంధించిన ఖాళీ స్థలాలపైనా కన్నేశారు. వీటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనికి కొంత మంది రాజకీయల నాయకులు సైతం వత్తాసు పలుకుతున్నారు. అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంపై పలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి.

కొన్నేళ్ల క్రితం సర్వే నెంబర్ 463లో గతంలో బహిర్భూమి కోసం స్థలం ఉండేది. దాని తొలగించి అదే ప్రాంతంలో గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించింది. వాటి ద్వారా లక్షల రూపాయలు అద్దెలు కూడా వస్తున్నాయి. అప్పట్లోనే దీని సమీపంలోని సర్వే నెం 463/1 దస్తావేజు నెంబరు 1992/2001 గల ఆసామికి కొంతమేర బహిర్భూమి ప్రదేశాన్ని అనధికారికంగా అప్పగించేశారు. మిగిలిన ప్రదేశంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించినట్లు ప్రతిఫలంగా అప్పటి పాలకవర్గానికి లక్షల్లో సొమ్ములు ముట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం 463/1 స్థలం గల యజమాని ఈ ఆక్రమణ భూమిలో నూతన నిర్మాణాలు చేపట్టేందుకు పనులు మొదలుపెట్టాడు. పంచాయతీ కార్యదర్శి ఈ పనులు తాత్కాలికంగా అడ్డుకున్నట్లు వినికిడి. దీనిపై కూడా బేరసారాలు జరుగుతున్నాయని కొందరు, కార్యదర్శికి బాగానే సొమ్ములు ముట్టాయని మరికొందరు ఆరోపిస్తున్నారు. తన సొంతస్థలంలో రుడా అనుమతులు పొంది ఆక్రమించిన పంచాయతీకి చెందిన స్థలంలో నిర్మాణం చేపట్టాడని స్థానికులు కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈ కారణంగానే పనులను నిలిపేసినట్లు సమాచారం. ప్రస్తుత కడియం కార్యదర్శిగా కొనసాగుతున్న ఈయన కొన్ని నెలలు కడియపులంక పంచాయతీ ఇంఛార్జ్ కార్యదర్శిగా కూడా విధులు నిర్వహించారు. అక్కడ కూడా ఆయనపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు, రాజకీయ నాయకులు కొందరు పాత్రికేయులు కూడా ఈ ఆక్రమణలకు సహరించి ముడుపులు అందుకున్నారనే ఆరోపణలు కూడా స్థానికుల్లో వినపడుతున్నాయి. ఈ వ్యవహారంపై నిగ్గు తేల్చాలని పలువురు సామజిక కార్యకర్తలు కోరుతున్నారు.



గతంలో పంచాయతీ నిర్మించిన షాపింగ్‌కాంప్లెక్స్



సంఘీభావం తెలుపుతున్న ఇండియా బ్లాక్ నాయకులు

దేశ ప్రజల రక్షణ కోసమే 'ఇండియా'

విలేకరుల సమావేశంలో ఇండియా బ్లాక్ నేతలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి


దేశ ప్రజల రక్షణ కోసమే ఇండియా బ్లాక్ పేరుతో వివిధ రాజకీయ పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ఈ పొత్తు భారతదేశ రాజ్యాంగ రక్షణ కోసమే అని కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆప్ నేతలు అన్నారు. శుక్రవారం కాకినాడలోని ఓ హోటల్లో ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించాలని విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు విహెచ్.హనుమంత రావు హాజరై మాట్లాడారు. దేశంలో ప్రతిపక్షాలను గొంతుకలను నొక్కేసేలా కేంద్రంలోని బిజెపి పాలన సాగుతుందన్నారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు బిజెపి తీరని ద్రోహం చేసిందన్నారు. బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా ఇండియా కూటమి పని చేస్తోందన్నారు. బిజెపి హయాంలో అవినీతి పెచ్చు మీరి పోయిందన్నారు. బ్యాంకులను మోసం చేసిన వారిని బిజెపిలోకి ఆహ్వానిస్తున్నారన్నారు. అదానీ, అంబానీల కోసం రూ.10 లక్షల కోట్ల రుణాలను బిజెపి సర్కారు మాఫీ చేసిందన్నారు. కార్పొరేట్ల సేవలతో తరిస్తుందన్నారు. కోర్టులను వారు ఆధీనంలో పనిచేసేలా ఫాసిస్ట్ బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపితో అంటకాగుతూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. ఆయా పార్టీల అభ్యర్థులను ఓడించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి ఎంఎం.పల్లంరాజు మాట్లాడుతూ దేశ రక్షణకు ఇండియా కూటమిలోని పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. తప్పుడు ఆరోపణలతో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. అలాగే తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని కూడా అరెస్ట్ చేసేందుకు మతతత్వ 2లో..

10 నుంచి కాలువల మూసివేత పేజీ 8 ▲

ఎవరికీ భయపడేది లేదు : ముద్రగడ పేజీ 8 ▲

లో ఓల్టేజ్ సమస్యలపై ధర్నా పేజీ 7 ▲

కార్టూ'నిజం'



నువ్వా.. నేనా..

- పిఠాపురంలో పోటాపోటీ ప్రచారం
- పవన్‌కు మద్దతుగా సినీ నటులు
- వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న వైసిపి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఈసారి ఎన్నికల్లో పిఠాపురం సెంటర్ పాయింట్ అయింది. రాజకీయ నాయకులంతా ఈ నియోజకవర్గం గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. ప్రజల్లోనూ దీని చుట్టూనే చర్చ సాగుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం పిఠాపురానికి క్యూ కడుతున్నారు. మెగా కుటుంబం నుంచి ఒక్కొక్కరుగా వచ్చి పవన్ కళ్యాణ్ తరపున ప్రచారంలో పాల్గొంటున్నారు. అటు సినీ స్టార్లతో సహా టీవీ ఆర్టిస్టులు క్యాంపెయిన్ చేస్తున్నారు. నియోజకవర్గంలోని మూడు మండలాల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మరోవైపు అధికార పార్టీ అభ్యర్థి వంగా గీత తరుపున కూడా పలువురు నాయకులు ప్రచారం చేస్తున్నారు. త్వరలోనే ఇక్కడ సిఎంతో బహిరంగ సభను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరో 10 రోజులు మాత్రమే గడువు ఉండడంతో ఉదయం 7 గంటల నుంచే వివిధ ప్రాంతాల్లో రాత్రి 9 గంటల వరకు వంగా గీత ఇంటింటికీ ప్రచారంలో పాల్గొంటున్నారు.

వైసిపి శ్రేణులు కూడా ఎక్కడికక్కడ డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. ఇలా నువ్వా నేనా అంటూ ఇరు పార్టీల నేతలు పోటా పోటీగా ప్రచారం పర్వం కొనసాగిస్తున్నారు. లక్ష ఓట్ల మెజారిటీ వస్తుందని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ ఇంత మందిని దింపి ఎందుకు ప్రచారం చేయిస్తున్నారని వంగా గీత ఈ సందర్భంగా ఎద్దేవా చేస్తున్నారు. ఆయనే ఒక పవర్ స్టార్ అయినప్పుడు ఓటమి భయం ఎందుకు పట్టుకుందని ప్రశ్నిస్తున్నారు. మిగిలిన స్టార్లను దింపి ప్రచారం చేయాల్సిన అవసరం ఏముందంటున్నారు. వంగా గీతను ఇక్కడ ఎలాగైనా గెలిపించాలనే పట్టుదలతో ఉన్న వైసిపి వ్యూహాత్మకంగా వ్యవహరి స్తుంది. ఆ పార్టీ ప్రత్యేక బృందం ఇప్పటికే సామాజిక వర్గాల వారీగా సమీకరణలు మొదలుపెట్టింది. వివిధ సంఘాల నాయకులు, సామాజిక వర్గాల పెద్దలను కలుసుకుని తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నాల్లో ఉంది.



పవన్‌కళ్యాణ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న సినీనటుడు వరుణ్‌తేజ్

కీలక సమస్యలను పట్టించుకోని అభ్యర్థులు?

నాయకులు ప్రచారం నిమిత్తం వస్తున్నారు వెళ్తున్నారు తప్ప పిఠాపురం ప్రజల సమస్యల గురించి ప్రస్తావిస్తున్నవి మాత్రం ఎక్కడా ఉండట్లేదు. స్థానికంగా ఉన్న దీర్ఘకాలిక 2లో..

సాయుధ పోలీసుల బందోబస్తు

జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

శాంతి భద్రతల పరిరక్షణకు, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పహరా కాయడంతో పాటు సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పోలింగ్ సరళిని పరిశీలిస్తారని జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అమల్లో ఉంటుందని అన్నారు. నియోజకవర్గాల్లో ఎటు వంటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించరాదన్నారు. అధికారిక పర్యటనలతో ఎన్నికల పర్యటనలను జోడించరాదన్నారు. నియమా వళి అమల్లో ఉన్నంతకాలం ఓటర్లను ప్రభావితం చేసే కొత్త ప్రకటన లు జారీ చేయకూడదన్నారు. ఎన్నికల విధుల్లో నియమితులైన అధికారులు మంత్రుల సమావేశాల హాజరు కాకూడదన్నారు. మంత్రులు ఎన్నికల ప్రచారాలకు ప్రభుత్వ పైలెట్ వాహనాలను వినియోగించరాదన్నారు. మంత్రులు, రాజకీయ నేతల పర్యటనలను ప్రత్యేక వీడియో బందాలు చిత్రీకరిస్తున్నాయని, వీటిని ఎన్నికల పరిశీలకులు ప్రతి రోజు పరిశీలించి కోడ్ ఉల్లంఘు నల పై ఎన్నికల సంఘానికి నివేదిస్తార న్నారు. మైదానాలు హెలిప్యాడ్లు తదితర పబ్లిక్ ఆస్తులు ఫస్ట్ కం ఫస్ట్ పద్ధతిపై అన్ని రాజకీయ పార్టీలకు కేటాయించాలన్నారు. పబ్లిక్ ఆస్తులయితే ఒక పార్టీ గుత్తాధిప త్యాన్ని అనుమతించరాదన్నారు. ఐటీ ప్లాట్ఫారం, ఇ ఆఫీసు ల ద్వారా శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు స్కీములు వర్కులు మంజూరు చేయరాదన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బదిలీలు నిషేధమన్నారు. సాధారణ ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావ రణంలో జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఓటరు ఎవరికి ఓటు వేశారో ఓటరుకు తప్ప వేరే ఎవరికీ తెలిసే అవకాశం లేకుండా వివి పాట్లను ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లు ఎవరికీ భయపడకుండా నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేసి ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టపరచాలన్నారు పోలింగ్ కేంద్రాల్లో వీడియో కెమెరాలు వెబ్ కాస్టింగ్ చిత్రీకరణ ఉంటుందన్నారు. పోలింగ్ సమయంలో ఎన్నికల సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లు సూక్ష్మ పరిశీలకులతో కలసి మాక్ పోలింగ్ 50 ఓట్లతో అన్ని బటన్లు నొక్కి చేస్తారని తెలిపారు. మాక్ పోల్ చేసిన 50 ఓటర్లను తొలగించి వివి ప్యాట్లో స్లిప్పులు కూడా తొలగించి క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ఇవిఎంల్లో సాంకేతిక లోపాలను పరిష్కరించేందుకు ఇంజినీర్లు అందుబాటులో ఉంటారని లేదా వేరే యంత్ర పరికరాన్ని సమకూరు స్తారన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు ఫొటోగుర్తింపు కార్డు లేనిపక్షంలో ఆందోళనకు గురి కావలసిన అవసరం లేదన్నారు. ఎన్నికల సంఘం సూచించిన ప్రత్యామ్నాయ 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక దానిని చూపి నిర్భయంగా ఓటు సద్వినియోగం చేసుకోవచ్చని తెలి పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ ఈనెల 13వ తేదీన నిర్వహిస్తారని అన్నారు. పోలింగ్ సరళిని వీడియో గ్రఫీ చిత్రీకరణ చేసి జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయానికి అనుసంధానం చేసి పర్యేవేక్షిస్తారన్నారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శన

ప్రజాశక్తి-అమలాపురం

సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అమలాపురం పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాజేశ్వర్ గోయల్, పరదీప్ కుమార్ శుక్రవారం కలెక్టరేట్లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. కార్యక్రమంలో వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్ సుమిత్ దాస్ గుప్తా, సీ విజిల్ యాప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీవిజిల్ ఫిర్యాదులపై చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘునల పై సి విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ, సీ విజిల్ యాప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 2న 4 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో 1 ఫిర్యాదు ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించినది కాదని ధృవీకరించామన్నారు. మిగిలిన 3 ఫిర్యాదులను వంద నిమిషాల లోపు పరిష్కరించామన్నారు.

శెట్టిబలిజల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం బోడసకుర్రు బిఆర్కె ఫంక్షన్ హాల్లో శెట్టిబలిజలు ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శెట్టిబలిజలు కూటమి కి బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని కూటమి బలపరిచిన అభ్యర్థులు కోరారు. సమావేశంలో రామచంద్రపురం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ అమలాపురం నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు, అమలా పురం టిడిపి పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

ఉండ్రాజవరం -సత్యవాడ 11 కెవి ఫీడర్ నందు ఆర్డిఎస్ఎస్ పనుల నిమిత్తం సత్యవాడ గ్రామ ప్రజలకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 5 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని ఎపి ఇపిడిసిఎల్ నిడదవోలు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.వీరభద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వ్యవసాయ, వాణిజ్య, గృహ వినియోగదారులు సహకరించాలని ఎఇ ఎన్.దొరబాబు కోరారు.

తాళ్ల డేవిడ్ ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు తాళ్ల డేవిడ్ రాజ్ (65) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మాజీ మంత్రి సంగీత వెంకటరెడ్డి ప్రియ శిష్యునిగా గుర్తింపు పొంది కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులను నిర్వహించిన తాళ్ల డేవిడ్ జనసేన పార్టీలో చేరారు. అయితే ఇటీవల కాలంలో ఆయన జనసేన పార్టీ నుంచి వైసిపిలో చేరారు. శుక్రవారం ఆలమూరులో జరిగిన వైసిపి అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తాళ్ల డేవిడ్ అస్వస్థతకు గురి కావడంతో ఆయనను రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. అక్కడ గుండెపోటుతో మృతి చెందినట్లు ఆయన బంధువులు తెలిపారు. తాళ్ల డేవిడ్ మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

'కరోనా సేవలపై అసత్య ప్రచారం'

ప్రజాశక్తి-మండపేట

కరోనా సమయంలో నేను ప్రజలకు ఏం చేయలేదని ఎంఎల్సి తోట త్రిమూర్తులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట టిడిపి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కరోనా సమయంలో తాను కరోన బారిన పడినా నియోజకవర్గ ప్రజలందరికీ పౌష్టికాహార కిట్లు అందించానని అన్నారు. దీనిపై వారి పార్టీ నాయకుడు కర్రి పాపారాయుడే స్వయంగా తనకు ఫోన్ చేసి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు చెప్పారన్నారు. అదే కరోన సమయంలో మీరేం ఉద్ధరించారో ప్రజలకు చెప్పా లని ఎంఎల్ఎ వేగుళ్ల డిమాండ్ చేశారు.

దేశ ప్రజల రక్షణ కోసమే 'ఇండియా'

(మొదటి పేజీ తరువాయి)

బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో అధిక ధరలతో ప్రజల సతమతమవుతున్నారన్నారు. బిజెపి హయాంలో దేశం నిరుద్యోగ భారతంగా మారిపోయిందన్నారు. ఈ సమయంలో ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించి దేశాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, నాయకులు దువ్వా శేషబాబ్జి, సిపిఐ నాయకులు కె.బోడకొండ, ఆప్ నాయకులు నరాల శివ, కృష్ణమోహన్, వరదరాజులు, కాంగ్రెస్ నాయకులు మల్లిపూడి రాంబాబు, పైడా రామ్కుమార్, మట్టా ప్రసాద్, డి.గాంధీరాజు, కాకినాడ సిటీ కాంగ్రెస్ అభ్యర్థి చెక్కా నూకరాజు, కాకినాడ రూరల్ అభ్యర్థి పిల్లి సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నువ్వా..నేనా..

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై స్పష్టత ఇవ్వకపోవడం తాజా దుస్థితికి దర్పణం పడుతుంది. చాలాకాలంగా పిఠాపురం వాసులు ఎదురుచూస్తున్న కీలక సమస్యల విషయంలో అన్ని పార్టీలది అదే తంతులా కనిపిస్తుంది. సమస్యలను పక్కనబెట్టి ఇతర అంశాలు చుట్టూనే ప్రచారం సాగుదోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దత్తాత్రేయుడు పుట్టిన నేల అంటూ పవన్ కళ్యాణ్ పదేపదే ప్రస్తావించడం, పాదగయ వంటి పుణ్యక్షేత్రం గురించి చెప్పుకొస్తుండడం, పిఠాపురాన్ని ఆధ్యాత్మిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని పదేపదే చెప్పడం పూర్తిగా ఒక మతస్తులను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగానే చూస్తున్నారు. మరోవైపు ఇరు పార్టీల నేతలు సామాజిక వర్గాల వారీగా సమావేశాలను నిర్వహిస్తున్నాయి. ఒకవైపు మతం, మరోవైపు కుల రాజకీయాల ప్రస్తావనే తప్ప పిఠాపురం ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఏలేరు ఆధునికీకరణ, సుద్ధగడ్డ వరద ముంపు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి కల్పన, సముద్ర కోత నివారణ వంటి ఇతర కీలక విషయాలపై మాత్రం ప్రస్తావన తేవట్లేదు. అనేకేళ్లుగా అభివృద్ధికి దూరంగా ఉండిపోయిన పిఠా పురం మాత్రం ఇప్పుడు వార్తల్లో నిలుస్తున్నందుకు సంతోషించాలో.. వస్తున్న నేతలు, సినిమా స్టార్లు కీలక సమస్యలపై మాట్లాడకపోవడంతో నిరాశ చెందాలో అర్థం కాని స్థితిలో పిఠాపురం ఓటర్లు ఉన్నారు.

సారా తయారీ, అమ్మకాలపై నిఘా పెంచాలి

ఎఇబి డిప్యూటీ కమిషనర్ ఎం .శంకరయ్య

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

నాటు సారా తయారీ, అమ్మకం, బెల్ట్ షాప్ల అమ్మకం నిఘా పెంచాలని ఎఇబి డిప్యూటీ కమిషనర్ ఎం .శంకరయ్య అన్నారు. ఆయన శుక్రవారం కొవ్వూరు ఎస్ఇబి స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శంకరయ్య మాట్లాడుతూ ఎన్నికల విధులలో నిర్లక్ష్యం తగదని, నాటు సారా తయారీ, అమ్మకం , బెల్ట్ షాప్ ల అమ్మకం నిరోధించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులో ఉన్నందున విధులలో అలస్యం తగదని, అక్రమ మద్యం నిల్వలను గుర్తించి మద్య రహిత ఎన్నికల నిర్వహణ కు నడుం కట్టాలని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డు ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో స్టేషన్ హౌజ్ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు, ఎస్ఐ ఎన్.కళ్యాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్ల పరిశీలన

ప్రజాశక్తి -మామిడికుదురు

వచ్చే విద్యా సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే విద్యా కానుక కిట్లను డిఇఒ కమలకుమారి శుక్రవారం పరిశీలించారు. లూటుకుర్రు హైస్కూల్లో స్టాక్ పాయింటును ఆమె సందర్శించారు. స్కూల్ బ్యాగ్స్, యూనిఫారం, టెక్ట్స్ బుక్స్, వర్క్ బుక్స్లకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు సిఎంఒ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

క్రైం వార్తలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-సీతానగరం

కాటవరం ఇసుక వే్‌బ్రిడ్జి సమీపం రహదారిలో శుక్రవారం వాకింగ్ వెళ్లి డివైడర్‌పై సేద తీరుతున్న వ్యక్తిని ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మతి చెందాడు. కాటవరం గ్రామానికి చెందిన కాట్రగడ్డ చిరంజీవిరావు (58) మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లారు. ఆర్‌టిసి బస్సు ఢీకొని మృతి చెందారు. ఆయన మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఆర్‌టిసి బస్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంఘటనా స్థలాన్ని ఆర్‌టిసి డిపో మేనేజర్ షబ్నం పరిశీలించారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

పజాశక్తి -బిక్కవోలు

పందలపాక గ్రామంలో చెట్టుకు ఉరివేసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పందలపాక గ్రామానికి చెందిన పెరుమాళ్ల సురేష్ (36) పందలపాక గ్రామంలో సత్తెమ్మ తల్లి గుడి దగ్గర మలుపులో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బుజ్జి బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనపర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎస్ఇబి దాడుల్లో ఒక వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-గోపాలపురం

ఎస్ఇబి దాడుల్లో తొక్కిరెడ్డిగూడెం గ్రామంలో 10 మద్యం సీసాలతో ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఇబి సిఐ కెవి.స్వామి తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి ఆత్రేయపురం

మద్యానికి బానిసై ఆరోగ్యం క్షీణించడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఒక వ్యక్తి చనిపోయిన సంఘటన మెర్లపాలెం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం కాసాని సూరిబాబు కూలి పనులు చేసుకుంటూ భార్యా బిడ్డలను పోషించుకుంటున్నాడు ఇటీవల కాలంలో మద్యానికి బానిస అవ్వడంతో ఆరోగ్యం క్షీణించి అనారోగ్యానికి గురయ్యాడు. ఈనెల 2న జీవితం మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు. కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్టు ధ్రువీకరించినట్టు ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీల్లో రూ.2 లక్షలు సీజ్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణ పరిధిలోని మెహర్ కాంప్లెక్స్ వద్ద ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల తనిఖీల్లో భాగంగా శ క్రవారం బైక్ పై వెళుతున్న ఇద్దరి నుంచి సుమారు రూ.1.30 లక్షల నగదు రూ.73 వేలు, మొత్తం రూ.2.03 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలూ చూపించకపోవడంతో డబ్బును సీజ్ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పెద్దాపురం ఆర్ఒ కార్యాలయానికి తరలించారు.

యువకునిపై పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

బాలికను ప్రేమ పేరుతో నమ్మించి లైంగిక దాడికి పాల్పడిన సంఘటనలో సీతానగరం పోలీసులు ఒక యువకునిపై పోక్సో కేసు నమోదు చేశారు. మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలిక కనిపించడం లేదని ఆమె తల్లి సీతానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శుక్రవారం బాలిక గ్రామానికి వచ్చి పోలీసులకు లైంగిక దాడి విషయం తెలియజేయడంతో యువకునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

టిడిపి అభ్యర్థులు గంటి, హరీష్ ప్రచారం

ప్రజాశక్తి-కాజులూరు



కొలంకలో ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి అభ్యర్థులు

టిడిపి అమలాపురం పార్లమెంటు, రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు గంటి హరీష్ మాధుర్, వాసంశెట్టి సుభాష్ శుక్రవారం మండలంలోని కోలంక, పెదలంక, కుయ్యేరు గ్రామాల్లో పర్యటించారు. జన సైనికులు ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలకు నాయకులకు ఎండ వేడిమిని తట్టుకునేందుకు మజ్జిగ, శీతల పానీయాలు అందించారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థులు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తులను దృష్టిలో ఉంచిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి సభ్యులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు సర్పంచులు భూపతిరాజు చిట్టిరాజు, చిరవూరి సత్యనారాయణరాజు స్థానిక నాయకులు దాట్ల విజయ గోపాలరాజు, దాట్ల బుచ్చిబాబు రాజు, బొండా వెంకటేశ్వరరావు, కంబాల వీరబాబు, బూరెల పెదకాపు, ఆకుల అంజి, కంబాల చిన్న, గుబ్బల యేసు రాజు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

సాధారణ ఎన్నికల్లో భాగంగా కాకినాడ జిల్లాలోని ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ జారీ చేశామని, నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా ఉపాధి శిక్షణ అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బంది పిఒ, ఎపిఒ, ఒపిఒ డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది, వీడియోగ్రాఫర్లు ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమాల్లో ఇప్పటికే ఫారం 12, 12డి దరఖాస్తు చేసుకున్నారన్నారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా జిల్లాలో పనిచేస్తూ వేరే జిల్లాలో ఓటు హక్కు కలిగిన సిబ్బంది కోసం ఈ నెల 7, 8 తేదీల్లో కాకినాడ ప్రభుత్వం పిఆర్ డిగ్రీ కళాశాలోను ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు.

పంతం నానాజీ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -కాకినాడ రూరల్, కరప



రోడ్ షోల్లో పాల్గొన్న నానాజీ

కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాల్లో విజయం సాధించనుందని జనసేన పార్టీ అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. శుక్రవారం కాకినాడ రూరల్ నేమాం గ్రామంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. పండూరు, తమ్మవరం, పెనుమర్తి, కొత్తూరు బర్మా కాలనీ గ్రామాల్లో ఆయనకు ఘన స్వాగతం పలికారు. సాయంత్రం పోలవరం, హార్బర్ పేట, వాకలపూడి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరస్తుడైన జగన్ పరిపాలించడం వల్లే రాష్ట్ర అధోగతి పాలయ్యిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించడం తథ్యమన్నారు. వైసిపి హయాంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యం కావడంతో ఐదేళ్లలో ప్రజలంతా విసిగెత్తి పోయారన్నారు. ఎప్పుడు ఎలక్షన్లు వస్తాయా, ఎప్పుడు ప్రభుత్వాన్ని గద్దె దించుదామా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. ఈ రోడ్ షోలో టిడిపి రూరల్ కో ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకె శ్రీనివాస్ బాబా, టిడిపి రూరల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కర్రెడ్ల గోవింద్, బిజెపి నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, పితాని లీలావతి, నండూరి సత్తిబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి-యంత్రాంగం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శుక్రవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.

గోకవరం ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం గోకవరం మండలంలోని వీర్లంక పల్లి, పెంటపల్లి, రంప ఎర్రంపాలెం, తిరుమల పాలెం, గంగంపాలెం, ఠాకూర్ పాలెం, మల్లవరం, జగన్నాధపురం, కామరాజుపేట, కొత్తపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి మారోతి శివ గణేష్ పర్యటించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొమ్మిది హామీల గురించి వివరించారు. రెండు లక్షల రైతు రుణమాఫీ, ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు రూ.8,333, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం



ప్రచారంలో ముమ్మిడివరం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ధర్మారావు

రూ.400, ఐదు లక్షలతో పేదలకు గహ నిర్మాణం, వద్ధులకు పెన్షన్ రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రైతులకు గిట్టుబాటు ధర, ఉచిత విద్య తదితర పథకాలను వివరించారు. మే 13న నిర్వహించబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ ఎంపీ గా పోటీ చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పల్లం రాజుకి, జగ్గంపేట ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేసిన మరోతి శివ గణేష్‌ను అఖండమైన మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ వత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ, చంద్రమౌళి వెంకటరత్నం , గుర్రాల రత్నాజీరావు, బదిరెడ్డి ప్రసాద్, బొల్లం బాపిరాజు, కొండా శ్రీను, మాసారుపు అప్పారావు, ఎగుపాటు మహేష్ పాల్గొన్నారు. **ముమ్మిడివరం** పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాకారం అవుతుందని ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలేపు ధర్మారావు అన్నారు. మండల పరిధిలోని తానేలంక మరియు నగర పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు దివి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఇంటింటా వెళ్లి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్.బాలకృష్ణ, ఎం.రాజశేఖర్ లతో పాటు పలువురు



ప్రచారంలో జగ్గంపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శివగణేష్

కార్యకర్తలు పాల్గొన్నారు. **గోపాలపురం** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోడాదాసి మార్టిన్ లూథర్ ఎన్నికల ప్రచారం మండలంలో శుక్రవారం పర్యటించారు. మండలంలోని సాగిపాడు, దొండపూడి, హుకంపేట, గంగోలు, రాంపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దేశం, రాష్ట్రం భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యమని అన్నారు. గోపాలపురం నియోజకవర్గం అభివద్ధి కషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పిసిసి ప్రధానకార్యదర్శి జ్యేష్ట సతీష్ బాబు, మండల కాంగ్రెస్ అద్యక్షుడు మట్టపర్తి రామ్మోహనరావు, గన్నిన రామారాయుడు, వేగివాడ నాగేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, కౌలురి బాబాజిరావు, గుత్తికొండ సూరి బాబు, కుంకాలా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హోమ్ మంత్రి వనిత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నల్లజర్ల

తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం గుండేపల్లి, తూర్పు పడమర చోడవరంలో శుక్రవారం రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా ఆమె జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్ పరిపాలనలో లబ్ధి పొందిన వారు ఎందరో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ గన్నమనీ సుబ్బారావు, నాయకులు భోగవల్లి రాజ్యలక్ష్మి, నిమ్మకాయల శేషారావు, ఎంపిటిసి సభ్యులు చోడసాని సునీత, జంగా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లి ప్రచార ర్యాలీ

మామిడికుదురు గోగన్నమఠంలో రాజోలు నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగొల్ల పల్లి సూర్యారావు శుక్రవారం ప్రచార ర్యాలీ ప్రారంభించారు మగటపల్లి, కొమరాడ, ఈదరాడ, మామిడికుదురు, గెద్దాడ గ్రామాల్లో ప్రచార ర్యాలీ నిర్వహించారు. వివిధ పార్టీల నుంచి వైసిపిలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి, ఎంపీ అభ్యర్థి రాపాక వరప్రసాద్ రావులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎన్నిలక ప్రచారం లో భూపతి రాజు సత్తిబాబు రాజు, ఎంపిపి కుసుమ వనజకుమారి, సూరిశెట్టి బాబి, బొలిశెట్టి భగవాన్, వలవల సత్యమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెద్దేవంలో వైసిపి అభ్యర్థుల రోడ్ షో

తాళ్లపూడి రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు ఎంఎల్ఎ అభ్యర్థి తలారి వెంకట్రావు శుక్రవారం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. జిల్లా వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ఆయన ఇంటి వద్ద నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించగా ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులు ప్రచార వాహనంపై గ్రామమంతా రోడ్ షో లో పాల్గొన్నారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ టి.వెంకట్రావు, జెడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపిపి జొన్నకూటి పోసిరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రోడ్ షో రావూరుపాడు గ్రామం తరలి వెళ్ళింది.

ఇంటింటా జగ్గిరెడ్డి పచారం

ఆలమూరు మండల కేంద్రంలో కొత్తపేట వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి శుక్రవారం పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వంలో సిఎం జగన్ సారథ్యంలో అర్హులందరికీ పథకాలు అందించామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై మీ రెండు ఓట్లు వేసి ఎంపిగా రాపాక వరప్రసాదని, మరలా ఎంఎల్ఎగా చిర్ల జగ్గిరెడ్డిని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, నాయకులు పాల్గొన్నారు.

బలుసుతిప్పలో పొన్నాడ

కాట్రేనికోన: తీర ప్రాంత మత్స్యకార గ్రామమైన బలుసు తిప్ప గ్రామంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, జెడ్‌పిటిసి సభ్యుడు నేల కిషోర్, మండల కన్వీనర్ నల్ల నర్సింహమూర్తి, వైస్ ఎంపిపి సాన బోయిన నాగేశ్వరరావు, సర్పంచులు నాతి అలివేణి సత్యనారాయణ, మల్లాడి ఏడుకొండలు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థి విప్పర్తి ప్రచారం

అయినవిల్లి పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు శుక్రవారం క్రాప, శంకరాయగూడెం, కె.జగన్నాథపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిఎం జగన్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకుంటూ మ్యానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ అభ్యర్థి విప్పర్తి ప్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తోట నరసింహంపై అసత్య ఆరోపణలు తగవు

ప్రజాశక్తి-గోకవరం

జగ్గంపేట నియోజకవర్గం నుంచి వైసిపి తరపున పోటీ చేస్తున్న మాజీ మంత్రి తోట నరసింహం పై అసత్య ఆరోపణలు చేయడం తగదు అని గోకవరం మండల వైసిపి నాయకులు అన్నారు. తోట నరసింహంపై అసత్య ఆరోపణలను వారు ఖండించారు. శుక్రవారం గోకవరం ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో మండల వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన పలువురు నాయకులు మాట్లాడుతూ తోట నరసింహం అనారోగ్యంతో ఉన్నారని ఆయన నడవలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఆయనపై అసత్య ఆరోపణలు తగదన్నారు. ఈ ఆరోపణలు చేసిన వ్యక్తులు గతంలో టిడిపిలో ఉండి తమ సౌలభ్యం కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ ఉంటారని ఆరోపించారు. మే నెల 13న జరిగే సార్వత్ర ఎన్నికల్లో వైసిపి అన్ని విధాల సిద్ధంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

మండల కేంద్రమైన గోకవరంలో ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో వైసిపి కార్యాలయాన్ని శుక్రవారం పార్టీ యువనాయకుడు తోటరాంజీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ మండలంలో వైసిపి కార్యకలాపాలు పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన ఈ పార్టీ కార్యాలయం ఉపయోగపడుతుందన్నారు. వైసిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యాలయం ఉపయోగించుకుని రానున్న ఎన్నికల్లో పార్టీకి మెరుగైన సేవలు అందించాలని రాంజీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి శ్రేణులతో జ్యోతుల నవీన్ సమావేశం

గోకవరం మండలంలోని మల్లవరం, తిరుమలాయపాలెం, గంగంపాలెం, కామరాజుపేట, కొత్తపల్లి గ్రామాలలో టిడిపి క్లస్టర్ ఇన్చార్జులు ఉంగరాల రాము,కన్నబాబు, భరత్ బాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ పాల్గొని నాయకులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అధికార వైసిపి ఎన్నికలలో అనేక జిమ్మిక్కులకు పాల్పడుతోందని అప్రమత్తంగా ఉండాలని నవీన్ తెలిపారు.

గ్రామాల్లో బండారు ఎన్నికల ప్రచారం

ఆలమూరు మండలంలోని మడికి, మూలస్థానం, జొన్నాడ గ్రామాల్లో కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో కలిసి వారు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని బండారు సోదరులు అభ్యర్థించారు. తనతో పాటుగా ఎంపీగా గంటి హరీష్ మాథూర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన అధ్యక్షుడు బండారు శ్రీనివాసు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

కొత్తపేట రావులపాలెం గ్రామం నుంచి మాజీ ఎంపిటిసి సభ్యుడు ఇళ్ల రాజేష్ మరియు చోడే సత్యనారాయణ వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రావులపాలెం మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నేలటూరులో నెక్కంటి ఎన్నికల ప్రచారం

కపిలేశ్వరపురం మండలం నేలటూరు గ్రామంలో మాజీ ఎంపిపి, టిడిపి నాయకుడు నెక్కంటి బాలకృష్ణ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తు పై వేసి, ఎంపి గా హరీష్ మాథూర్‌ను, ఎంఎల్ఎగా వేగుళ్ల జోగేశ్వరరావు ను గెలిపించాలని కోరారు. ఆయన వెంట సలాది పట్టాభి రామయ్య, సుంకర కృష్ణ, రుద్రాక్షుల సోమేశ్వరరావు, సిద్ధాని సుబ్రహ్మణ్యం, కడలి గోవిందు రాజు, గెద్దాడ చిన బాబు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రాభివృద్ధి : దాట్ల

ప్రజాశక్తి-ముమ్మిడివరం



టిడిపిలో చేరిన వారికి కండువాలు కప్పతున్న దాట్ల సుబ్బరాజు

టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాయని కూటమి టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు అన్నారు. కొత్తలంక, అయినా పురం మరియు నగర పంచాయతీ పరిధిలో మండల పార్టీ అధ్యక్షుడు అర్ధాని శ్రీనివాస రావు ఆధ్వర్యం లో శుక్రవారం ఇంటింటా ప్రచారంలో సుబ్బరాజు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలకు ఉపయోగపడే విధంగా రూపొందించిన పథకాలను వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలోపెట్టి అభివృద్ధి చేసే సత్తా టిడిపికే ఉందన్నారు. ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డు ప్రాంతంలో టిడిపి నాయకుడు రెడ్డి సుబ్బారావు ఇంటివద్ద జరిగిన కార్యక్రమంలో వైసిపి నుంచి టిడిపి లో చేరిన 25 మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే అయినా పురం గ్రామ కమిటి అద్వర్యం లో ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, దొమ్మేటి రమణ కుమార్, చిక్కాల అంజి బాబు, దంగేటి శ్రీను, పెన్నాడ శివ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో దుర్గేష్ ప్రచారం

పెరవలి మండలం నడుపల్లి, నడుపల్లికోట, కానూరు తదితర గ్రామాల్లో కూటమి బలపరిచిన నిడదవోలు నియోజకవర్గ జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కందుల దుర్గేష్, నియోజవర్గ టిడిపి ఇంచార్జ్, మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు, నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త భోగవల్లి ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో జనసేన, టిడిపి మండల అధ్యక్షులు అతికాల శ్రీను, పిప్పర రవి, మాజీ డిసిఎంస్ ఛైర్మన్ భూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

పిఎంపిలతో వైసిపి ఆత్మీయ సమావేశం

పెరవలి కానూరు గ్రామం మెయిన్ రోడ్ లో ఉన్న వైనాట్ ఫంక్షన్ హాల్ నందు నిడదవోలు నియోజకవర్గ పిఎంపి సంఘ సభ్యులు ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి జి. శ్రీనివాస్ నాయుడు విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు మండలాల పిఎంపి సంఘాల సభ్యులకు వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమం లో నియోజవర్గ పిఎంపీ యూనియన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కూటమికే ఎమ్ఆర్‌పిఎస్ మద్దతు

ప్రజాశక్తి - సీతానగరం

ప్రతి నియోజకవర్గంలోని పూర్తిస్థాయి మద్దతును ప్రకటిస్తామని ఎమ్ఆర్‌పిఎస్ తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి గాంధీ అన్నారు. ఎమ్ఆర్‌పిఎస్ తూర్పుగోదావరి జిల్లా నాయకులు ఆధ్వర్యంలో మండల ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. గాంధీ మాట్లాడుతూ కూటమి బలపరిచిన రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ, రాజమ:హేంద్రవరం బిజెపి ఎంపీ అభ్యర్థి పురందేశ్వరిని గెలిపించేందుకు మాదిగ, మాదిగ ఉప కులాల వారికి అవగాహన కల్పిస్తున్నామన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న నాగబాబు, వర్మ

పలు గ్రామాల్లో నాగబాబు, వర్మ ప్రచారం

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని బి.కొత్తూరు, పి.తిమ్మాపురం, పి.రాయవరం, రాపర్తి, భోగాపురం, బి.ప్రత్తిపాడు గ్రామాల్లో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, మాజీ ఎంఎల్ఎ వర్మ, బిజెపి ఇన్‌ఛార్జి కృష్ణంరాజు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మ్యానిఫెస్టోను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామన్నారు. పవన్ కల్యాణ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమమంలో కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

కూటమితోనే ఎపి అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి- రౌతులపూడి

కూటమితోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి, జనసేన, నేతలు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎ.మల్లవరం, బిబి.పట్నం. గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం టిడిపి నాయకులు పైల రామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు.

ఖాతాల్లో జమ కాని వారికి ఇంటి వద్ద పింఛన్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో 23 గ్రామాల్లో 11,934 మంది పింఛనుదారుల్లో 200 మంది మినహా మిగిలిన వారందరికీ పింఛన్ల పంపిణీ చేసినట్టు ఎంపిడిఒ జి.ఉషారాణి తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్నవారు 8,608 మంది, బ్యాంకు ఖాతాలు లేని, నడవలేని వారు 3,326 మంది ఉండగా వీరిలో ఇంటివద్ద 3,326 మందికి పింఛన్లు పంపిణీ చేసినట్టు తెలిపారు. బ్యాంకు ఖాతాలు సక్రమంగా లేని సుమారు 200 మందికి ఇంటి వద్ద పింఛన్ల పంపిణీ చేస్తామన్నారు.



శిబిరంలో మాట్లాడుతున్న ఆర్‌ఒ సీతారామారావు

ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో ఎన్నికల విధులు నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. శుక్రవారం స్థానిక లూథరన్ హైస్కూల్లో పోలింగ్ ఏర్పాట్లు, ఇవిఎంల నిర్వహణ అంశాలపై రెండు విడతలుగా నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను, నిర్దేశించిన విధి విధానాలను అధికారులు, సిబ్బంది పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఇవిఎంలను ట్యాంపరింగ్ చేస్తారనే అపోహలను తొలగించేందుకు అవగాహన పెంచాల్సిందన్నారు. వివి ప్యాట్స్, ఓటర్ వెరిఫికేషన్ పేపర్, ఆడిట్ ట్రైలర్‌పై పూర్తి సమాచారం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. అనంతరం ఇవిఎంల పనితీరు, పోలింగ్ ప్రక్రియ ఏర్పాట్లు, పోలింగ్ అధికారుల విధి విధానాలు, ఓటింట్ కంపార్ట్మెంట్, బ్యాలెట్ బాక్సుల ఆపరేటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ సుబ్రహ్మణ్యం, డిటిలు పద్మజ, భాను కుమార్ పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ప్రత్యేక రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ శుక్రవారం ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం, ఆదిత్య సిబ్బంది, విద్యార్థులచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తూ వేసవిలో బ్లడ్ బ్యాంకులకు తమవంతు సాయం అందిస్తున్నట్టు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో సూరంపాలెం విద్యా ప్రాంగణంలోని సిబ్బంది పాల్గొని ఎంతో ఉత్సాహంగా 267 మంది రక్తదానం చేశారు. రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న ముగ్గురికి ప్రాణదానం చేసిన వాళ్లం అవుతామని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి రక్తదాన శిబిరం సందర్శించి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాకులను అభినందిస్తూ జిల్లాలో రక్తదానం అనగానే ఆదిత్య గుర్తుకు వచ్చేలా గుర్తింపు వచ్చిందంటే అది ఆదిత్య సిబ్బంది, విద్యార్థులు కషి ఫలితం అని అన్నారు. వేసవిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన సిబ్బందికి రోటరీ క్లబ్ సభ్యులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డాక్టర్ కె.రవిశంకర్, డాక్టర్ డి.సతీష్ కుమార్, డాక్టర్ సంజయ్, ఎస్‌టివి.ఎస్.కుమార్, డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ సురేష్, డీన్‌లు, విభాగాధిపతులు ఎన్ఎస్-ఎస్ కో ఆర్డినేటర్స్, డాక్టర్ పి.కామరాజు, రోటరీ బ్లడ్ బ్యాంక్ కాకినాడ, పెద్దాపురం రోటరీ ప్రెసిడెంట్, టి.సత్యనారాయణ, కెఎస్ఆర్‌కె.చౌదరి, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్, ట్రాన్స్‌పోర్ట్ సిబ్బంది పాల్గొని డాక్టర్ సతీష్ రెడ్డిని సత్కరించారు.



వైస్ చైర్మన్ భారీ గజమాలతో సత్కరిస్తున్న సిబ్బంది

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-గండేపల్లి, తాళ్లరేవు

మండలంలోని మల్లేపల్లి ఉప సర్పంచ్, వైసిపి నాయకుడు దొమ్మ శ్రీను, 10 మంది వార్డు సభ్యులు మరో 150 మందితో కలిసి శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలతో నెహ్రూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్‌విఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కోర్పు సాయితేజ, జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, అడబాల భాస్కరరావు, యర్రంశెట్టి బాబ్జి, కుంచే రామకృష్ణ, దిడ్డి శ్రీను, పోసిన బాబూరావు, జనసేన నరసింహనాయుడు,, బిజెపి నాయకులు కోలాట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయతీ వార్డు సభ్యులు కొప్పాడి వెంకటేశ్వరరావు, పోతాబత్తుల రాంబాబు టిడిపిలో దాట్ల సుబ్బరాజు సమక్షంలో చేరారు. వీరితోపాటు గాడిమొగ కు చెందిన పలువురు యువకులు తెదేపా కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రేకాడి వీరబాబు, పెసింగి నూకరాజు, అరదాడి సూరిబాబు తదితరులు ఉన్నారు. సుంకరపాలెం మాజీ సర్పంచ్ మోపూరి శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో సుంకరపాలెంకు చెందిన పలువురు టిడిపిలో చేరారు.



తాళ్లరేవులో సుబ్బరాజు సమక్షంలో టిడిపిలో చేరిన యువత

వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-పిఠాపురం

సహదయ మిత్రమండలి ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా తరగతులను స్థానిక సూర్యరాయ గ్రంథాలయంలోని చెలికాని భావనరావు సభా సదన్‌లో ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ పి.ఎన్ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి క్షణం చాలా విలువైనదన్నారు. వేసవి సెలవులలో విద్యార్థులు సమయాన్ని వధా చేసుకోవద్దని పాఠశాలలో కేవలం పాఠ్యాంశాలు మాత్రమే బోధిస్తారని, కానీ ఈ శిక్షణ తరగతుల్లో పాఠ్యాంశాలతో పాటు ప్రతి విద్యార్థినీ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమయ్యే వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలు, ఏకాగ్రత, సృజనాత్మక కళలు, దేశభక్తిని పెంపొందించుకోవడం మొదలగు అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. ప్రతి విద్యార్థి ఈ శిక్షణ తరగతులకు హాజరై తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు సంస్థ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు మాట్లాడుతూ 24 ఏళ్లుగా నిరాటంకంగా ఈ వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. విద్యార్థులందరూ క్రమం తప్పక శిక్షణా తరగతులకు హాజరవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పోతుల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి సిహెచ్.సతీష్, కోశాధికారి పి.పావని, సీనియర్ సభ్యులు కె.అప్పారావు, ఎన్.గంగబాబు, శ్రీకృష్ణదేవరాయలు, ప్రభు మాస్టారు, గ్రంథాలయ ప్రధాన కార్యదర్శి కొండేపూడి శంకరరావు, భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ పి.వేణు, టిఎన్.ప్రసాద్, రవీంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.



శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న పిఎన్.రాజు

రెండో దశ శిక్షణ కార్యక్రమం పరిశీలన

ప్రజాశక్తి కాకినాడ రూరల్

పిఒ, ఎపిఒ పోలింగ్ సిబ్బంది రెండో దశ శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ పరిశీలించారు. ఇవిఎం, వివి.ప్యాట్స్ పనితీరు, పోలింగ్ ప్రక్రియ నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్..పోలింగ్ సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలింగ్ సిబ్బందికి సిద్ధం చేసిన భోజనం ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల విధులు, ఇవిఎంల వినియోగానికి సంబంధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బంది అప్రమత్తతో వ్యవహరించి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సిబ్బంది తర్ఫీదు పొందాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కాకినాడ రూరల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఇట్ల కిషోర్ ఇతర ఎన్నికల అధికారులు తదితరులు ఉన్నారు.



హోమ్ ఓటింగ్ ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఆర్‌ఒ

హోమ్ ఓటింగ్ ఏర్పాట్లపై ఆర్‌ఒ సమీక్ష

ప్రజాశక్తి-కాకినాడ

వికలాంగులు, వృద్ధుల కోసం ఈ నెల 5న హోమ్ ఓటింగ్ అవకాశం కల్పిస్తున్నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై రూట్ ఆఫీసర్లతో గురువారం తన ఛాంబర్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌ఒ మాట్లాడుతూ కాకినాడ సిటీ నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్ కోసం 43 మందిని గుర్తించామన్నారు. వీరి ఇంటి వద్దకే వెళ్లి ఓటు వేయించేందుకు ఐదు రూట్‌లుగా విభజించామన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైన సూచనలు ఇచ్చారు. ఐదవ తేదీ న ఒక్కరోజు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు వేయలేని పరిస్థితుల్లో ఉన్న వారి కోసం ఈ హెూమ్ ఓటింగ్ ప్రక్రియ జరుగుతోందని స్పష్టం చేశారు.



మస్తర్లను తనిఖీ చేస్తున్న ఎంపిడిఒ నారాయణ

ఉపాధి హామీ పనుల తనిఖీ

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

మండలంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం తనిఖీలు చేసినట్లు ఎంపిడిఒ నారాయణ తెలిపారు. మూలపేట, అమరవల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి వేసవి దృష్ట్యా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మస్తర్లు తనిఖీ చేశారు. మస్తర్లు వేసే విషయంలో ఇటువంటి లోపాలు ఉండకూడదని మేట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు తెలిపారు



ప్రచారంలో పాల్గొన్న పంతం నానాజీ

90 మంది జనసేన పార్టీలో చేరిక

ప్రజాశక్తి -కాకినాడ రూరల్, కరప

తమ్మవరం, నేమాం, కొత్తూరు, బర్మా కాలనీ చెందిన వైసిపి నాయకులు తమ అనుచరులతో జనసేనలో పార్టీలో కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి పంతం నానాజీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గొల్లపల్లి సుబ్రమణ్యం, రేవు రాజు, మామిడి మహేంద్ర మురళి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు.

పరిమి బాబుకు పలువురి పరామర్శ

ప్రజాశక్తి-గండేపల్లి

ఇటీవల గాయపడిన సొసైటీ మాజీ అధ్యక్షుడు టిడిపి సీనియర్ నాయకులు పరిమి బాబును శుక్రవారం పలువురు నాయకులు పరామర్శించారు. జెడ్.రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, కుంచే రాజా, జాస్తి వసంత్, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల ఆంజనేయులు పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట టిడిపి నాయకులు సుంకవల్లి రమేష్, పైపూరి సారంగబాబు ఉన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న పంతం సందీప్

పంతం నానాజీ తనయుని ప్రచారం

ప్రజాశక్తి -కాకినాడ రూరల్,కరప

జనసేన పార్టీ కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం నానాజీని గెలిపించాలని ఆయన కుమారుడు పంతం సందీప్ విస్తత ప్రచారం నిర్వహిస్తున్నారు. సర్పవరం, భావ నారాయణపురంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మితో కలిసి పంతం సందీప్ ప్రచారంలో పాల్గొన్నారు

విద్యార్థినికి ఎంఎల్ఎ అశోక్ అభినందన

ప్రజాశక్తి - యానాం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో యానాం రీజియన్‌లో టాపర్‌గా నిలిచిన పిల్లా ఐశ్వర్యను స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ తన కార్యాలయంలో అభినందించారు. ఐశ్వర్య రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతోంది. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధికంగా 563 మార్కులు సాధించినందుకు ఎంఎల్ఎ అశోక్ ఐశ్వర్యను సత్కరించి అభినందించారు.

కాండ్రకోటలో చినరాజప్ప ప్రచారం

ప్రజాశక్తి-పెద్దాపురం

కాండ్రకోట గ్రామంలో శుక్రవారం రాత్రి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ప్రకటించారన్నారు. అభివద్ధితో పాటు సంక్షేమానికి తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి), ఎలిశెట్టి నాని, మొయిళ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వైసిపి విజయ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి-పెద్దాపురం

వైసిపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం పెద్దాపురం 13 వ వార్డు పరిధిలోని బ్యాంకు కాలనీ, సుధా కాలనీ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు,వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని సేవలు ప్రజల వద్దకే వచ్చాయన్నారు. సచివాలయాల నిర్మాణం, వాలంటీర్ల ఏర్పాటుతో ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగకుండా అన్ని పనులు జరుగుతున్నాయన్నారు .వైసిపి పాలనలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరు దొరబాబు, పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ పాలన చంద్రన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి-సామర్లకోట

ఎటువంటి భారాలు వేయకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఒక్క నారా చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పెద్దాపురం ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుణ్ణం చంద్రమౌళి తదితరులు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మదేవుం గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు తోటకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థి చినరాజప్ప కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గున్నం చంద్రమౌళి మాట్లాడుతూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చినరాజప్పకు హ్యాట్రిక్ విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు.



శిక్షణను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నివాస్

పోలింగ్ నిష్పక్షపాతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-పిఠాపురం

సాధారణ ఎన్నికలకు సంబంధించి మే 13న పోలింగ్ ప్రక్రియ నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ అన్నారు. శుక్రవారం పిఠాపురం నియోజకవర్గం సంబంధించి పట్టణంలోని బిఎంఆర్ పాఠశాలలో రెండో దశ పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పిఠాపురం నియోజకవర్గ ఆర్ఓ ఎస్.రామసుందర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి పరిశీలించారు. పోలింగ్ రోజున సిబ్బంది వ్యవహరించవలసిన తీరు, ఇవిఎం, వివి.ప్యాట్స్ వినియోగం, మాక్ పోల్, వివిధ రకాల కవర్ల వినియోగం, పిఒ డైరీ, 17 సి వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిఠాపురం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, మీడియా సెంటర్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పిఒ, ఎపిఒ ఇతర పోలింగ్ సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలన్నారు. రెండో దశ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ విధులకు ఎంపికైన పిఒ, ఎపిఒ ఇతర పోలింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా పోలింగ్ విధులు నిర్వర్తించాలన్నారు. ప్రధానంగా ఈ శిక్షణ కార్యక్రమంలో ఇవిఎం, వివి.ప్యాట్స్ ల్యాబ్స్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి పోలింగ్ సిబ్బందికి ప్రాక్టికల్‌గా అవగాహన కల్పిస్తామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఆర్‌డిఒ సీతారామారావు

ఇంటి వద్ద ఓటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎంపిక చేసిన 155 మంది ఓటర్లకు ఈ నెల 4, 5 తేదీల్లో వారింటి వద్దే వారు ఓటు వేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ హోమ్ ఓటింగ్ పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది నాలుగు టీములుగా పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటారన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే 880 మంది అధికారులు, సిబ్బందికి స్థానిక లూథరన్ హైస్కూల్లో పోస్టల్ బ్యాలెట్‌కు ఏర్పాటు చేశామన్నారు.



పోలీస్ కవాతు నిర్వహిస్తున్న ట్రైనీ డిఎస్‌పి యశ్వంత్

జి.మేడపాడులో పోలీస్ కవాతు

ప్రజాశక్తి -సామర్లకోట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ట్రైనీ డిఎస్‌పి యశ్వంత్ పేర్కొన్నారు. జి.మేడపాడులో సిఐఎస్ఎఫ్ బలగాలతో శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట సిఐ సురేష్, ఎస్ఐలు మౌనిక, మూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

FORMAT C-1

(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: BODA L VENKATA PRASANNA

Name of Political Party: INDAN NATIONAL CONGRESS

Name of Election: General Assembly Elections 2024

Name of Constituency: 50 – Rajahmundry City - AC

I **Boda L Venkata Prasanna , s/o Boda Amarnath, aged 36 years, resident of D NO 81-33-8/3, Flat No C2, Nekkanti Heights, Walkers Park, Venkateswara Nagar, Rajahmundry City** , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

SI No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	IX Additional District Judge, Rajahmundry	Crl Appeal No 147/2023 Appeal pending	138 and 142 NI Act	C C No1528 of 2018 II Additional JFCM, Rajahmundry 06-03-2023	06-03-2023 6 months simple imprisonment and fine
	Cr No 237 of 2024	III Town PS registered on 24-04-2024 Vth Addl JFCM, Rajahmundry	323 IPC		

Format C-l

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors.Vs. Union of India &Anr.)

Name and address of candidate: **PARAMAT SYAM KUMAR**, S/o. **RAMA MURTHY**, D. No. 2-69, Samanasa Village, Amalapuram Mandal, Dr. BR Ambedkar Konaseema District – 533 213

Name of political party: **INDIPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **General Election – 2024 (APLA)**

*Name of Constituency: **44-AMALAPURAM (SC) ASSEMBLY CONSTITUENCY**

I, **PARAMATA SYAM KUMAR** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court/Police Station	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Hon'ble AJFCM Court, Amalapuram	Cr. No. 105/2010	In this case both parties were compromised in Lok-Adalath by the Hon'ble AJFCM Court, Amalapuram on 05.09.2017.	U/s 341, 149, 147,427 IPC and Sec 3 PDPP Act
2	Amalapuram Taluk P.S	Cr. No. 79/2016	In this case both parties were compromised u/s 320(8) Cr.P.c before Lok-Adalath Court, Amalapuram on 13-03-2018.	U/S 498(A), 506 r/w 34 IPC
3	Amalapuram Town PS	CC No. 285/2022	C.C. awaited / charged on 31.10.2022	U/S 341 R/w 34 IPC.
4	Amalapuram Town PS	CC No. 139/2023	Case is UI	U/S 341 R/w 34 IPC.
5	Amalapuram Town PS	CC No.67/2024	Case is UI	U/S 323,506 R/w 34 IPC.

(B) Details about cases of conviction for criminal offences

Sl.no.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
Nil	Nil	Nil	Nil
Nil	Nil	Nil	Nil
Nil	Nil	Nil	Nil

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

పింఛన్ల కోసం పడిగాపులు



గోపాలపురంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాలో పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు

వేసవిలో బ్యాంకుల వద్ద వృద్ధుల నిరీక్షణ

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్నికల నిబంధనలు దృష్ట్యా పింఛన్ల కోసం వృద్ధులకు అవస్థలు తప్పడం లేదు. పింఛన్ కోసం బ్యాంకుల వద్దకు వెళ్లిన లబ్ధిదారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. లబ్ధిదారులు పింఛన్ కోసం బ్యాంకులకు వెళ్లి పడిగాపులు పడుతున్నారు.

రామచంద్రపురం ఎన్నికల నిబంధనలు దష్ట్యా లబ్ధిదారులు పింఛన్లకు పలు అగచాట్లు పడాల్సి వస్తుంది. ఎన్నికల కోడ్ పుణ్యమా అంటూ గత రెండు నెలలుగా పండుటాకులైన వద్ధులు పంచాయతీ కార్యాలయం వద్ద, బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు. వేసవి ఎండలు సైతం లెక్కచేయకుండా ఉదయం ఎనిమిది గంటలకు బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు. గత నెలలో వాలంటీర్లు వ్యవస్థను నిలుపుదల చేసిన ఎన్నికల కమిషన్ పంచాయతీల వద్ద పింఛన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అయితే పంచాయతీల గంటల తరబడి నిలబడిన వద్ధులు ఎండకు తాళలేక పలు రకాల చోట్ల సొమ్మసిల్లి పడిపోవడంతో మే నెల నుండి పింఛన్లను బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. అదేవిధంగా బ్యాంకు ఖాతాలు లేని వారికి నేరుగా ఇంటికి వెళ్లి చెల్లించాలని సూచించారు. అయితే క్షేత్రస్థాయిలో ఇది పెద్ద సమస్యగా తయారైంది. ఉదయం 8 గంటలకే వెళ్లి బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు. బ్యాంకు సమయం 10 గంటలు అయ్యేసరికి వేసవి ఉష్ణోగ్రతలకు వద్ధులు తాళలేక ఇకట్ల గురవుతున్నారు. లబ్ధిదారుల పింఛన్లను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం, అకౌంట్లు లేని వారికి పంచాయతీ సచివాలయ సిబ్బంది పంపిణీ చేయాలని సూచించినప్పటికీ సమయానికి వద్ధులకు పింఛన్లు సక్రమంగా అందకపోవడంతో ఈ ఎండలు వేడి కి తాళలేక సమయానికి పింఛన్లు అందక వృద్ధులు ఇక్కట్లకు గురవుతున్నారు. **మామిడికుదురు** గత నెలలో సచివాలయాల్లో పింఛన్ అందజేసిన ప్రభుత్వము ఈ నెలలో బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని ముందస్తు సమాచారం లేక గతంలో మాదిరిగా ఈసారి కూడా సచివాలయాల్లో పంపిణీ చేస్తారనుకుని సచివాలయాల చుట్టూ గత మూడు రోజుల నుంచి లబ్ధిదారులు తిరుగుతున్నారు అసలు ఏ బ్యాంకు ఖాతా కు తమ ఆధార్ కార్డు లింక్ అయ్యిందో ఏ బ్యాంకులో పింఛన్ సొమ్ము జమ చేశారో తెలియక వితంతువులు, వృద్ధులు ఆందోళనకు గురయ్యారు. పింఛన్ సొమ్ము చేతికి వచ్చేసరికి వారం రోజులు పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచంలో ఉన్న వద్ధులు, నడవలేని వికలాంగులు, దీర్ఘకాలిక రోగులు ఉన్న వారికి మాత్రమే ఇంటింటికి వెళ్లి పింఛన్ సొమ్ము ఇవ్వాల్సి ఉంది. బ్యాంకుకు వెళ్లాలంటే జిల్లాలో అనేక గ్రామాలలో బ్యాంకులు లేవు. కేవలం మండల కేంద్రాల్లో 2,3 బ్యాంకు శాఖలున్నాయి దీంతోసమీపంలో గ్రామాల పింఛన్దారులు తమ సొమ్ము కోసం మండల కేంద్రాలకు రావాల్సి ఉంది మరి కొంతమంది బ్యాంకు ఖాతాలు మనుగడలో లేవు. నిర్వహణ లేని ఖాతాల్లో నగదు ఉపచారించుకోవాలంటే ఛార్జీల పేరిట కొంత సొమ్ము మినహా హించు కొనే అవకాశముంది. **గోపాలపురం** నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులకు పింఛన్లు అందడం లేదు మండుటెండల్లో ఆపసోపాలు పడుతూ బ్యాంకుల వద్దకు పోతే అక్కడ ఖాతా పనిచేయడం లేదని, నిబంధనలు ఉన్నాయని, విట్నెస్ సంతకాలు కావాలని బ్యాంకులవారు షరతులు చెబుతుంటే ఏమీ అర్థం కాని పరిస్థితుల్లో వృద్ధులు పడే అవస్థలు ఇన్నీ అన్నీ కావు . గోపాలపురం బ్యాంకు వద్ద వృద్ధులు 'ప్రజాశక్తి'తో తమ గోడు వెళ్లబోసుకున్నారు.. బుచ్చిపాలెం గ్రామానికి చెందిన జక్కుల అమ్మిరాజు అనే వద్ధుడు రెండు రోజులుగా పింఛన్ కోసం 10 కిలోమీటర్ల దూరం నుండి గోపాలపురం బ్యాంకు చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నాడు. తన ఖాతా నంబరు పని చేయకపోవడంతో దానిని బతికించడానికి ముప్పుతిప్పలు పడుతున్నానని ఆవేదన చెందాడు. మండలంలోని నలుమూలల నుండి పింఛన్ కోసం పెద్ద ఎత్తున బ్యాంకు వద్దకు వృద్ధులు చేరుకున్నారు. పింఛన్ కొరకు బ్యాంకుకు వస్తున్న వృద్ధులకు అత్యధికంగా వారి ఖాతాలు పనిచేయకపోవడంతో వాటిని తిరిగి బతికించడం కొరకు అవస్థలు పడుతున్నామని తెలిపారు. **దేవరపల్లి** మండలంలో మే నెలకు సంబంధించిన సామాజిక పింఛన్లను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమచేయడంతో, ఆ పింఛన్ తీసుకోవడం కోసం వృద్ధులు పెన్షన్ దారులు గ్రామ సచివాలయాల చుట్టూ బ్యాంకులు చుట్టూ తిరుగుతున్నారు. మండలంలో శుక్రవారం సామాజిక పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద లబ్ధిదారులు పడిగాపులు కాస్తున్నారు. గతంలో వాలంటరీ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ పింఛన్ పంపిణీ జరిగేది. ఎన్నికల కోడ్ కారణంగా వారిని తొలగించడంతో పింఛన్ పంపిణీ సమర్థవంతంగా అమలు కావడం లేదు. కొంతమందికి బ్యాంకు ఖాతా ఉన్నా ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ లింక్ కాకపోవడంతో అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఉద్యోగులు సామాజిక పింఛన్లు పంపిణీ విషయంలో లబ్ధిదారులకు ముందస్తు సమాచారం అందిస్తే ఇబ్బందులు గురికాకుండా ఉంటారని పలువురు వృద్ధులు, పింఛన్ దారులు కోరుకుంటున్నారు.



రామచంద్రపురం ఎస్‌బిఐ వద్ద ఉదయం 8 గంటలకు వృద్ధుల నిరీక్షణ



దేవరపల్లి ఎస్‌బిఐ బ్యాంకులో..



గుత్తెనదీవి సబ్ స్టేషన్ వద్ద గ్రామస్తులు ధర్నా

లోఓల్టేజ్ సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎదుర్లంక, పాతఇంజరం, గుత్తెనదీవి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలు లోఓల్టేజ్ విద్యుత్ సమస్యలపై గుత్తెనదీవి 33/11కె.వి సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం దుక్కిపాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ కొత్త విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేయాలని, లోఓల్టేజ్‌లో ఉన్న గ్రామాలకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేయాలన్నారు. ఈ సబ్ స్టేషన్ నుంచి 5మెగా వాట్స్ గల యంత్రాలను తొలగించే ప్రయత్నం విద్యుత్ అధికారులు విరమించు కోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రాన్ని అక్కడ ఉన్న విద్యుత్ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన సైన్యం జాతీయ ఉపాధ్యక్షులు ములపర్తి శ్రీను బాబు, దుక్కిపాటి విజయ చంద్ర, రేవు సత్యనారాయణ, బాల, నేరేడి మెల్లి చంద్ర రావు, గిడ్డి సూర్య నారాయణ, మెల్లం సూర్య, కడలి సత్యనారాయణ గోపాలం, ముదునూరి నరసింహ రాజు, మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మెయిన్ రోడ్ కాకతీయ కళ్యాణమండపం సెంటర్ వద్ద మండలం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. శుక్రవారం 32వ రోజు వెత్సా గణపతిరావు కుమార్తె పుట్టినరోజు సందర్భముగా వారు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతకు మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు కతజ్ఞతలు తెలిపారు. వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా చలివేంద్రంలో మజ్జిగ పంపిణీకి దాతలు ముందుకు రావాలని కోరారు.

67 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-యంత్రాంగం

తూర్పుగోదావరి జిల్లాలో చాగల్లు మండలానికి చెందిన 29 మంది, గోపాలపురం మండలానికి చెందిన 16 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మామిడికుదరు మండలానికి చెందిన 22 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు.

చాగల్లు : చాగల్లుమండలంలో 29 వాలంటరీ రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఎన్.బుజ్జి తెలిపారు చాగల్లు -4సచివాలయం నుంచి 15 మంది, చాగల్లు -2 సచివాలయం నుంచి ఇద్దరు, చాగల్లు-3 సచివాలయం నుంచి ముగ్గురు, ఎస్.ముప్పవరం సచివాలయం నుంచి ఒక్కరు, చిక్కాల -1 సచివాలయం నుంచి ఒక్కరు, చిక్కాల -2 సచివాలయం నుంచి ఒక్కరు, బ్రాహ్మణ గూడెం సచివాలయం నుంచి 5మంది, చాగల్లు - 5 సచివాలయం నుండి ఒక్క వాలంటీరు. వారి వారి వ్యక్తిగత కారణముల రీత్యా రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. మండలంలో అన్ని సచివాలయాల నుంచి 274మంది వాలంటీర్లలో 102 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ తెలిపారు. **గోపాలపురం :** మండలంలో 16 మంది వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ కె .రమేష్ తెలిపారు. ఎంపిడిఒ రమేష్ మాట్లాడుతూ మండలంలోని సగ్గొండలో 10 మంది, రాజంపాలెంలో 5 మంది, గోపాలపురం 1 వాలంటీర్ స్వచ్ఛందంగా వారి రాజీనామా పత్రాన్ని ఎంపిడిఒకు అందించినట్లు తెలిపారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గాను 274 మంది వాలంటీర్లు ఉన్నారు. అందులో ఇప్పటివరకు 189 మంది రాజీనామా చేసినట్లు తెలిపారు. **మామిడికుదురు** పెదపట్నం సచివాలయంలో పనిచేస్తున్న 22 మంది వాలంటీర్లు రాజీనామా చేసి రాజీనామా పత్రాలను శుక్రవారం పంచాయతీ కార్యదర్శి జి.మైథిలికి అందజేశారు. సిఎం జగన్ తమకు అవకాశం కల్పించి ఉపాధి చూపారని జగన్‌ను సిఎం చేయడం కోసం వాలంటీర్ ఉద్యోగం అడ్డంకిగా మారింద న్నారు. పి.గన్నవరం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావుకి, అమలాపురం వైసిపి ఎంపి అభ్యర్థి రాపాక వరప్రసాదరావుల విజయం కోసం ప్రచారం చేస్తామన్నారు.



పెదపట్నంలో రాజీనామా పత్రాల ప్రదర్శిస్తున్న వాలంటీర్లు



గోపాలపురం ఎంపిడిఒ కె.రమేష్‌కు రాజీనామా పత్రాలు అందజేస్తున్న వాలంటీర్లు

భీమేశ్వరస్వామికి పల్లకీ బహూకరణ

ప్రజాశక్తి-రాజోలు

వేగివారి పాలెం గ్రామంలోనిపార్వతీ సమేత భీమేశ్వర స్వామికి అంబాజీపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ పనిచేస్తున్న బొక్కా శ్రీనివాస్, నాగమణి దంపతులు పల్లకీని బహూకరించారు. గ్రామస్తుల కోరిక మేరకు రూ.70 వేలు విలువ చేసే టేకు పల్లకీని స్వామి వారి సేవకు తయారు చేయించి ఇచ్చానని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిబాబు, కుమారస్వామి, అప్పారి గోపీనాథ్, గ్రామ పెద్ద తదితరులు పాల్గొన్నారు.

నేడు కాకినాడలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి - కాకినాడ

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు శనివారం కాకినాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. సాయంత్రం 6గంటలకు స్థానిక మేడలైను వద్దకు హెలికాప్టర్‌లో చేరుకుంటారు. నడకుదురు కుసుమ సత్య ఫంక్షన్ హాలుకు చేరుకుంటారు అక్కడి నుండి అన్నమ్మ ఘాటీ, జగన్నాథపురం బ్రిడ్జి మీదుగా రోడ్డు షో చేపట్టి సినిమా రోడ్డులోని సంతచెరువు వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అక్కడే తెలుగుదేశం పార్టీలో చేరికలు ఉంటాయి. పబ్లిక్ మీటింగ్ అనంతరం ఎడిబి రోడ్డులోని కొప్పవరం వద్ద రాత్రి బస చేస్తారు. ఆదివారం ఉదయం భీమవరానికి పయనమవుతారు.



సుబ్బరాజుకు నివాళులర్పిస్తున్న కృష్ణవేణి తదితరులు

సుబ్బరాజు మృతికి సంతాపం

ప్రజాశక్తి- మండపేట

ప్రజాశక్తి దినపత్రిక మండపేట విలేకరి పి.సుబ్బరాజు మృతికి ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్, సమన్వయ కమిటీ కన్వీనర్ ఎన్.పావనమూర్తి, డెస్క్ ఇన్‌ఛార్జి ఎస్.విశ్వనాథ్, సిబ్బంది సంతాపం తెలిపారు. దశాబ్దానికిపైగా ప్రజాశక్తికి సుబ్బరాజు సేవలందించారన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి సుబ్బరాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు కథనాలు రాస్తూ, వాటి పరిష్కారానికి చేసిన సుబ్బరాజు మృతి బాధాకరమని ఆమె అన్నారు. విలేకరిగానే కాకుండా, సిఐటియు, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో కూడా సుబ్బరాజు చురుకుగా పాల్గొనేవారన్నారు. సుబ్బరాజు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలోమండపేట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిహెచ్ రాణి, రాయవరం సిఐటియు కన్వీనర్ ఆదిలక్ష్మి ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ బి కొండ. , నరేంద్ర అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎం సూర్యకుమారి, అంగన్‌వాడీలు ఉన్నారు.

10 నుంచి కాలువల మూసివేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

గోదావరి పంటకాలువలకు ఈ నెల 10 నుంచి నీటి సరఫరాను నిలిపేస్తున్నామని గోదావరి డెల్టా ఛీఫ్ ఇంజినీర్ సతీష్‌కుమార్ తెలిపారు. డెల్టా పరిధిలో గల పంట కాలువలకు రబీకి సంబంధించి ఈ నెల 9వ తేదీ వరకూ నీటి సరఫరా ఉంటుందన్నారు. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా ప్రధాన కాలువలకు 10వ తేదీ సాయంత్రం ఆరు గంటల నుంచి నీటి సరఫరాను నిలిపేస్తున్నామన్నారు. ఈ వారం రోజుల్లో కాలువల పరివాహ ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు చెందిన వారు వేసవి రక్షిత సమ్మర్ స్టోరేజ్ చెరువులను పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన సూచించారు.

ఇండో నేపాల్ కరాటే ఛాంపియన్‌షిప్‌నకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మే 21 - 25 వరకు జరగబోయే ఇండోనేపాల్ కరాటే చాంపియన్ షిప్-2024నకు ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బిఎ ఎకనమిక్స్ మూడవ సంవత్సరం విద్యార్థి బి.నాగపండు ఎంపికయ్యాడు. ఈ మేరకు ప్రిన్సిపల్ రామచంద్ర విద్యార్థికి కళాశాల తరుపున రూ.37 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యార్థుల ఉన్నత లక్ష్యాలను ప్రోత్సహించడంలో కళాశాల ఎప్పుడూ ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు. నాగపండు ఇప్పటి వరకూ కరాటేలో 30 బంగారు పతకాలు, నోబెల్ ప్రపంచ రికార్డు, బ్లాక్ బెల్ట్ సాధించాడని తెలిపారు. ఇండో- నేపాల్ కరాటే ఛాంపియన్షిప్‌ను కూడా కైవశం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపల్ జి.చంద్రశేఖర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్.ఆదిమహేంద్ర, ఫిజికల్ ఎడ్యుకేషన్ సమన్వయకర్త ఎం.ప్రసాద్, పీడీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాల మేరకు ఎన్నికల ఏర్పాట్లు

జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేశామని జిల్లా సాధారన ఎన్నికల పరిశీలకులు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ కుమార్‌వ్యాస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 26 జిల్లాల ఎన్నికల సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి, ఎస్‌పిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఎస్‌పి, ఆరుగురు ఎన్నికల పరిశీలకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు ఎన్నికల సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రమణ్యం మాట్లాడారు. జిల్లాలో 1,577 పొలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. అదనపు పోలీసు బలగాలను కేటాయించాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ఇవిఎంల కమిషనింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైందన్నారు. కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం అసెంబ్లీ నియోజక వర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కాంత్ సరోఫ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి మైక్రో అబ్జర్వర్స్ నియమించామన్నారు. వేసవి దష్ట్యా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, తదితర ఏర్పాట్లు చేయాలని ఆర్ఒలకు సూచించామన్నారు. పోలీసు పరిశీలకులు బలరాం మీనా మాట్లాడుతూ, జిల్లాలో హింసాత్మక ఘటనలు ఏమి చోటు చేసుకోలేదని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తించి, అక్కడ వెబ్ కాస్టింగ్, వీడియో రికార్డింగ్, స్ట్రాంగ్ రూమ్ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసేలా కార్యచరణ రూపొందించా మన్నారు. రాజమండ్రి పార్లమెంటు నియోజక వర్గ వ్యయ పరిశీలకుల జై.అరవింద్ మాట్లాడుతూ, పోటీలో నిలిచిన అభ్యర్థులకు ఎన్నికల నియమ నిబంధనలు, ఖర్చులకు చెందిన వివరాలపై అవగాహన కల్పించామన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎన్నికల పరిశీలకు, కలెక్టర్, ఎస్‌పి తదితరులు

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా పిఒ, ఎపిఒలకు తొలి విడతగా శిక్షణ కార్యక్రమం నిర్వహించా మన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా నియోజక వర్గాలకు ఇవిఎంలను కేటాయించామన్నారు. పొలింగ్ సిబ్బందికి మే 6, 8 తేదీల్లో 2వ విడత శిక్షణ కార్యక్రమం, పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పోలింగ్ రోజున సిబ్బంది, మెటీరియల్ తరలింపు రవాణా ప్రణాళికా సిద్ధం చేసినట్లు తెలిపారు. మే 2న హోమ్ ఓటింగ్ నిర్వహించామన్నారు. ఎన్నికలలో నిర్వహించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేసి వాహనాలు కదలికలపై నిఘా పెట్టినట్లు మాధవీలత వివరించారు. ఓటర్ గుర్తింపు స్లిప్స్ పంపిణీ ప్రక్రియ ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్ పోస్టులను ఇతర అనుబంధ శాఖల తో కలిసి ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లి నియోజక వర్గ వ్యయ పరిశీలకులు నితిన్ కురాయన్, రోహిత్ నగర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యం

కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్

ప్రజాశక్తి- శంఖవరం

పేదల సంక్షేమమే వైసిపి లక్ష్యమని ఆ పార్టీ కాకినాడ పార్లమెంటు అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. శుక్రవారం ఆయన ప్రత్తిపాడు నియోజకవర్గం కత్తిపూడిలో జరిగిన పార్టీ ప్రచార కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి వరుపుల సుబ్బారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ పేదల పక్షపాతిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కరోనా వంటి కష్టకాలంలో సైతం పేదలను ఆదుకున్న వ్యక్తి జగన్ అని కొనియాడారు. మరోసారి ప్రభుత్వం అధికారంలోకొస్తే మరిన్ని సంక్షేమ పథకాలను పేద, మధ్య తరగతి వర్గాలకు అమలు చేస్తారన్నారు. అమలు సాధ్యం కాని మేనిఫెస్టోను విడుదల చేసి ప్రజలను మోసం చేయడానికి కూటమి సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపి, జనసేనను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. 2014లో ఇచ్చిన ఏ ఒక్క హామీని చంద్రబాబు అమలు చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గంటకో మాట, పూటకో నిర్ణయం తీసుకుంటూ ఆయన అభిమానుల్ని సైతం గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. రెచ్చగొట్టే ధోరణితో వ్యవహరిస్తున్నారని తెలిపారు. రాబోయేది వైసిపి ప్రభుత్వమే అని జోశ్యం చెప్పారు. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత కత్తిపూడి కృష్ణుడు బొమ్మ నుంచి కొత్తూరు రోడ్డు వరకూ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి అనంతబాబు, ఎంపిపి పర్వత రాజబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గజమాలతో అభిమానుల స్వాగతం



చలమల శెట్టికి స్వాగతం పలుకుతున్న మహిళలు

ఎవరికీ భయపడేది లేదు : ముద్రగడ

ప్రజాశక్తి - పిఠాపురం

తాను ఎవరికీ భయపడే వ్యక్తిని కాదని, ఎవరికీ భయపడేది లేదని కాపు ఉద్యమనేత వైసిపి నాయకుడు ముద్రగడ పద్మనాభం అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక రాజుగారి కోటలో వైసిపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఎంఎల్ఎ పెండెం దొరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన ముద్రగడ మాట్లాడుతూ జగన్ పేదల పెన్నిధి అన్నారు. జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు ఊపిరిని ఇస్తున్నాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి కుటుంబం నిత్యం పేదల కోసం పాటుపడే కుటుంబం అని తెలపారు. ప్రస్తుత కాలంలో గాని రాబోయే కాలంలో గాని ఇలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టే నాయకుడు పుట్టబోడన్నారు. అధికారం అనే ఆకలి తీర్చుకునేందుకు ఏర్పడిందే కూటమి అని విమర్శించారు. తన ఇంట్లో కూడా కుటుంబ చిచ్చు పెట్టారన్నారు. తన కుమార్తెతోనే తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారన్నారు. తన వియ్యంకుడు, జనసేన నాయకులు తన కుమార్తెతో తప్పుగా మాట్లాడించారన్నారు. తనపై ఎన్ని విమర్శలు, తప్పుడు ఆరోపణలు చేసినా భయపడేది లేదన్నారు. ఎలాంటి పదవీకాంక్ష లేదని జగన్‌కి తోడుగా ఉండడానికే వైసిపిలోకి వచ్చానన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ముద్రగడ

ఎన్నికల్లో వైసిపి శ్రేణులు అంతా ఐక్యంగా పనిచేస్తే రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం మన కోసం పనిచేస్తుందన్నారు. ఎంఎల్‌ఎగా వంగా గీతను, ఎంపీగా సునీల్ గెలిపించుకోవాలని కోరారు. ఎన్నికలు ముగిసిన తర్వాత తన పేరు ముద్రగడ పద్మనాభంగా ఉండాలా లేదా ముద్రగడ పద్మనాభ రెడ్డిగా ఉండాలో నిర్ణయించేది మీరే అన్నారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ, ఎంఎల్ఎ అభ్యర్థి వంగా గీత, గండేపల్లి బాబి, వర్ధినీడి సుజాత, మాకినీడి శేషు కుమారి, కరణం చిన్నారావు, సునీత పాల్గొన్నారు.

'సంక్షేమానికి పట్టం కట్టండి'

ప్రజాశక్తి -సామర్లకోట

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్సించే పార్టీ వైసిపి మాత్రమేనని, కావున రానున్న ఎన్నికల్లో సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టాలని ఆ పార్టీ పెద్దాపురం నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి దవులూరి దొరబాబు కోరారు. సామర్లకోట పట్టణ పరిధిలో 20వ వార్డులో ఆయన వైసిపి నాయకులతో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు దొరబాబుకు హారతులతో స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా దొరబాబు మాట్లాడుతూ స్థానికుడునైనా తనకు ఎంఎల్ఎగా అవకాశం కల్పించాలని, ఫ్యాను గుర్తుపై ఓటును వేసి గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు, నాయకులు చిట్టిమాని శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.